## ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన తేది.14-08-2024

## గంజాయి కేసులలో 09 మంది నిందితులను అరెస్ట్ చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. శ్రీ ద్వారకాతిరుమలరావు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటి టాస్క్ ఫోర్సు మరియు లా & ఆర్డర్ పోలీసులు గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం మరియు గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. "యాంటి నార్కోటిక్ సెల్" ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రత్యేక బృందాలు గంజాయి విక్రయించే మరియు తరలించే వారిపై 32 కేసులు నమోదు చేసి 94 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 230 కె.జి.ల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ క్రమంలో "యాంటి నార్కోటిక్ సెల్" మరియు లా& ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు నగరంలోని వివిధ ప్రదేశాలలో అనుమానంగా తిరుగుతున్న 09 మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 06 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

<u>నిందితుల వివరాలు:</u>

**సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం 296/2024 NDPS Act కేసులో**

1.కృష్ణాజిల్లా నందివాడకు చెందినచాగల్లు కృష్ణ చైతన్య రెడ్డి@ చైతు(23సం.)

2.కృష్ణా జిల్లా తోట్లవల్లురుకు చెందిన చాట్ల రవితేజ (24 సం.)

3.కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన వేములవాడ శివ రామ కృష్ణ (20 సం.)

కృష్ణ లంక పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం335/2024 NDPS Act కేసులో

4.విజయవాడ కృష్ణలంక రాణి గరితోట కు చెందిన కోరాడ అజయ్ (19 సం.)

5.గుంటూరు జిల్లా, మంగళగిరికి చెందిన కొక్కుల రుత్విక్ (23 సం.)

6.గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం కు చెందిన కలియపూడి అనిల్ కుమార్ (21 సం.)

7.గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం కు చెందిన పసుపులేటి నరేష్ (22 సం.)

పటమట పోలీస్ స్టేషన్ క్రైమ్.నెం:632/2024 NDPS Act కేసులో

8.విజయవాడ పటమటకు చెందిన గడ్డం లక్ష్మణ రావు(34 సం.)

9.విజయవాడ భవానిపురం కు చెందిన రేమల్లి కీర్తన్ @ బంటి @ బండ కీర్తన్ (21 సం.)

వీరందరూ వేరు వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు.

వీరిలో నలుగురు వ్యక్తుల (కలియపూడి అనిల్ కుమార్, పసుపులేటి నరేష్, గడ్డం లక్ష్మణ రావు మరియు రేమల్లి కీర్తన్) పై గతంలో గంజాయి కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం కూడా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒరిస్సా ఏజెన్సీ గ్రామాలలోని కొందరు గిరిజనుల వద్ద నుండి గంజాయిని తక్కువ డబ్బులకు సేకరించి వాటిని అధిక డబ్బులకు విజయవాడ తదితర ప్రాంతాల వారికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ కేసులలో నిందితులైన మరికొందరు పరారీలో ఉన్నారు.

•ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్ధాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్ మరియు Mail.IDల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475

- **Mail.ID: antinarcoticcell@vza.appolice.gov.in**